

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 27 మార్చి 2025 10 పేజీలు


# ఉపాధి హామీలో గోల్‌మాల్ ?

- ఇష్టారాజ్యంగా పని దినాల కల్పన ? 2లో
- క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ కరువు



సూర్య ఎండపల్లి

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు పనులు లేని సమయంలో ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించేందుకు ఏర్పాటుచేసిన జాతీయ ఉపాధి హామీ పథకం అక్రమార్కుల సంపాదనకు ఒక వరంలా మారింది. ఉపాధి హామీ పథకం పనులపై అధికారుల పర్యవేక్షణ లోపంతో ఫీల్డ్ అసిస్టెంట్లు తమ ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిధులను కొల్లగొడుతున్నారు. సామాజిక తనిఖీలను సైతం తూతూ మంత్రంగా నిర్వహించడం కూడా ఉపాధి క్షేత్ర సహాయకులకు కలిసివచ్చే అంశం.

## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ. 1 కోటి 9లక్షలు

సూర్య మల్యాల 2లో



## రాజన్న హుండీ ఆదాయం రూ 1.95 కోట్లు

2లో

సూర్య వేములవాడ



## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ హెచ్చరించారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో అక్రమనకు గురైన 90, ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ స్థలాన్ని (మిగతా 2లో)



## రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి

- ప్రభుత్వ భూములలో ఆక్రమణల తొలగింపుకు కట్టుదిట్టమైన చర్యలు
- మంథని పురపాలక భవన పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సూర్య మంథని

రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంథనిలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం లోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవన పనులను పరిశీలించారు. మందని రెవెన్యూ డివిజన్ అధికారి (మిగతా 2లో)





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

గురువారం 27 మార్చి 2025




## రిజర్వేషన్ బిల్లుకు పకడ్బంది వ్యూహాన్ని బీసీలు అనుసరించాలి

### - బీసీ సాధికారిత సంఘం నేత పొలాస నరేందర్



**సూర్య, వేములవాడ**

రిజర్వేషన్ బిల్లుకు అవరోధాలు రాకుండా కేంద్రం ఆమోదించేలా పకడ్బందీ వ్యూహాన్ని బీసీలు అనుసరించాలనిఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్ ఆమోదంలో జాప్యం జరిగితే బీసీ సంఘాల ఉద్యమం ఉదృతం అవుతుందని హెచ్చరించారు. త్వరితగతిన బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి వెను వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఇల్లు అలుకగానే పండుగ కాదని, పార్లమెంట్లో బిల్లు ఆమోధంకై పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలన్నారు. అసెంబ్లీలో ఈ నెల 19 న ఏకగ్రీవంగా ఆమోదం పొందిన 42 శాతం బీసీలకు రాజకీయంగా స్థానిక సంస్థలలో, విద్యా, ఉపాధి, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించుటకై ఆమోదించిన బిల్లుకు కేంద్రంలో ఎలాంటి అవరోధాలు రాకుండా, ఈ పార్లమెంట్లోనే కేంద్రం ఆమోదించేలా పకడ్బందీగా వ్యూహాన్ని అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సహాకారంతో చట్ట బద్ధముగా, శాస్త్రీయంగా, ఆమోదం పొందుటకుగాను, అన్ని బీసీ కుల సంఘాలు బీసీ సామాజికవేత్తలు, మేధావులు, ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ సంఘాలతో పాటుగా,అన్ని వర్గాలకు చెందిన బీసీలు, రాజకీయాలకు అతీతంగా, సమిష్టిగా, కేంద్ర ప్రభుత్వముపై ఒత్తిడి తెచ్చే విధంగా, పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందేలా కృషి చేయాలని నరేందర్ బీసీ సంఘాలను విన్నవించారు. స్వర్గీయులు తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత బీసీ రిజర్వేషన్లు సాధించేంతవరకు,పార్లమెంట్ ఆమోదం పొందేవరకు డిల్లీలోనే ఉన్నారని నరేందర్ గుర్తు చేస్తూ,అదే తరహాలో అఖిల పక్ష నేతలను వెంటబెట్టుకొని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిల్లీలో మకాం పెట్టాలని, సిఎంకు మద్దతుగా, వారికి అండగా బీసీ సంఘాలు ఎల్ల వేళల ఉంటారని, 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన చట్టాన్ని త్వరిత గతిన అమలు చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం త్రికరణ శుద్ధితో పార్ల మెంటులో బిల్లు పెట్టి ఆమోదం తెలిపి, గౌరవ రాష్ట్రపతిచే ఆమోద ముద్ర వేయించి, భవిష్యత్‌లో ఎలాంటి చట్టపరమైన చిక్కులు రాకుండా, శాస్త్రీయంగా చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వంను పోలాస నరేందర్ కోరారు. బీసీల అభ్యున్నతి కొరకు పదే,పదే మాట్లాడుతున్న వివిధ రాజకీయ పార్టీలు తమ చిత్తశుద్దిని నిరూపించుకునే అవకాశం వచ్చిందని, పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందేలా కృషి చేయాలని,42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా పొందిన వెంటనే స్థానిక సంస్థలకు ఎన్ని కలు నిర్వహించాలని,స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో జరిగే జాప్యం వలన గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని నరేందర్ స్పష్టం చేశారు.

## బండి సంజయ్‌పై ముస్తాబాద్ ఠాణాలో ఫిర్యాదు

**సూర్య,ముస్తాబాద్**



హైదరాబాద్‌లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుపై నిరాధారమైన, వ్యక్తిగత ప్రతిష్టను, కుటుంబ విలువను దిగజార్చే అనుచిత వ్యాఖ్యలు చేయడంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బుధవారం రోజున ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ నాయకులు స్థానిక ఎస్ ఐ సీహెచ్. గణేష్ కు పిర్యాదు చేసారు.ఈ సందర్భంగా కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకులు శీలం స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్‌పై బీదర్‌లో దొంగనోట్ల ముద్రణ ప్రింటింగ్ చేసినట్టు, ఆ నోట్లను ఎన్నికల్లో పంపిణీ చేశారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన నిరాధారమైన ఆరోపణలు కేసీఆర్ ప్రతిష్టను దిగజార్చేకుట్రలో భాగమని, ఈ మాటల వల్ల యావత్ తెలంగాణ ప్రజలంతా కూడా మన స్తాపానికి గురైనారని అన్నారు.ఉన్నత పదవులలో ఉన్నటువంటి వ్యక్తులు ఇలాంటి అసత్య ఆరోపణలు, నిరాధారమైనటువంటి ఆరోపణలు చేయడం చూస్తే బండి సంజయ్ గల్లీలో మాట్లాడే సిల్లీ లీడర్ లాగా మాట్లాడుతున్నాడని, ఈ అర్థంపర్థం లేని వికృతమైన మాటలు సరికాదని తను కేంద్ర మంత్రి అయినప్పటికీ కూడా ఇప్పటికీ తన మాట విధానంలో మార్పు రాలేదని ఇలాంటి తప్పుడు మాటలు మాట్లాడితే రానున్న రోజులలో తెలంగాణ ప్రజలు బండి సంజయ్ కి సరైన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు యండి. జహంగీర్, బైతి నవీన్, పుల్లూరి శ్రీనివాస్, కోడె శ్రీను, కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్, ఉపాధ్యక్షుడు కరెడ్ల మల్లారెడ్డి, సురేష్, అనమేని వెంకటేష్, ఆంజనేయులు, మెంగని కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### -కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేదర్ రెడ్డి

**సూర్య వీర్నపల్లి**




వీర్నపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం గురించి బుధవారం సమావేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేదర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇవాళ తల్లి సోనియా గాంధీ ఇచ్చిన మాటను నిలబట్టే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన ప్రభుత్వం చేస్తుంది వాస్తవం కాదా అని చెప్పినాడు రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పారు. దేశంలో బీజేపీ పార్టీ మతతత్వ జకీయాలను కొనసాగిస్తోందని, అంటరానితనాన్ని ప్రవేశపెట్టేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ వ్యవస్థల కోసం పనిచేస్తున్న బీజేపీ.. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేద్కర్ ను అవమానిస్తున్నారని మండిపడ్డారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను విజయవంతం చేయాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లింగయ్య, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, మండల ఉపాధ్యక్షుడు పని శివరామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ రాము నాయక్, వైస్ చైర్మన్ లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొంగు తిరుపతి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరిలాల్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు నందగిరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కాంతయ్య,దేశరాజు కుమార్ ,రాజు, గజల్ నాయక్, సంతోష్ నాయక్ ,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ అవగాహన సదస్సు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మోడల్ స్కూల్లో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్ అవగాహన కల్పించారు. మహిళా సాధికారత కోఆర్డినేటర్ రోజా విద్యార్థులకు బాలల సహాయ కేంద్రం 1098, మహిళా సహాయ కేంద్రం 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 నెంబఫోక్సో ఫోక్సో చట్టం, స్వీయ రక్షణ మొదలైన వాటి గురించి వివరించారుఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, సరిత, ప్రతాప్ కుమార్, రవి, రామస్వామి జనరల్ స్పెష లిస్ట్ దేవిక, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు

**సూర్య, వేములవాడ**



రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్, సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఈఓ వినోద్ ప్రసాదం అందజేశారు. అనంతరం చైర్మన్, సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వచనం కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న హుండీ లెక్కింపు సేవలో పాల్గొన్న నిలోజిపల్లి కొత్తపేట భక్తులు

**సూర్య, బోయినపల్లి**



మండలం నీలోజి పల్లి, కొత్తపేట గ్రామానికి చెందిన గ్రామస్తులు మల్యాల మండలం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం రోజున సేవా సమితితో పాటు హుండీ లెక్కింపు సందర్భంగా సేవలు అందించారు. వారు మాట్లాడుతూ స్వామివారి సేవకు రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.సేవ సమితి కార్యక్రమంలో కదిరే నాగరాజు, ఎర్ర శ్రీనివాస్, ఎర్ర రాజు, జక్కని నాగభూషణ్, ఎర్ర రాములు, గోనే అనిల్, ఎర్ర అశోక్, ఆవుల లక్ష్మణ్, మధు, కొత్తపేట బాలయ్య పాల్గొన్నారు.

## తరగతి పరీక్షల కేంద్ర అకస్మాత్తుగా సందర్శించిన డిఇఓ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో పదవ తరగతి విద్యార్థి పరీక్షల కేంద్రాన్ని సీసీ కెమెరా దృశ్యాలను మధ్యాహ్నం సమయంలో నడుస్తున్న జిల్లా పరిషత్ వీర్నపల్లి పాఠశాలలో డిఇఓ జనార్ధన్ రావు బుధవారం అకస్మాత్తుగా సందర్శించారు. పాఠశాల వివరాలు మధ్యాహ్న భోజన వివరాలు, మండల వనరుల వివరాలు, కేంద్ర వనరుల వివరాలను స్థానిక ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్ష కేంద్రం వివరాలు ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని వారికి పలు సూచనలు చేశారు. కాల దృశ్య విద్యార్థులకు త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని అన్నారు.

## లాభాల బాటలో సిరిసిల్ల అర్బన్ బ్యాంక్

### - బ్యాంకు చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లాభాల బాటలో నడుస్తోందని బ్యాంకు చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం సిరిసిల్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అర్థ సంవత్సర మహాసభ పట్టణంలోని పద్మశాలి కళ్యాణ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా గత అర్థ సంవత్సరంలో జరిగిన బ్యాంకు లావాదేవీలు రాబడి ఖర్చులను సభ్యులకు వివరించారు. అనంతరం బ్యాంకు అధ్యక్షులు రాపల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సభ్యుల సహాకారం తోనే సిరిసిల్ల అర్బన్ బ్యాంక్‌కు లాభాల బాటలో నడుస్తుందని అన్నారు. వినియోగదారులకు జాతీయ బ్యాంక్‌ల మాదిరిగా ఆధునిక సేవలను ప్రణాళిక బద్ధంగా అందిస్తున్నామని మరిన్ని సేవలను కూడా వినియోగదారులకు అందుబాటులోకి తెస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డి సి ఓ, అర్బన్ బ్యాంకు అధ్యక్షులు రాపెల్లి లక్ష్మి నారాయణ,ఉపాధ్యక్షులు అడ్డగట్ల మురళి, డైరెక్టర్లు గుడ్ల సత్య నందం,చొప్పదండి ప్రమోద్, పాటి కుమార్ రాజు,బూర రాజు, వేముల సుక్కమ్మ, అడ్డగట్ల దేవదాస్, ఏనుగుందుల శంకర్, వలుస హరిణి, పత్తిపాక సురేష్, కోడం సంజీవ్, మాజీ అధ్యక్షులు గూడూరి ప్రవీణ్, దార్ణం లక్ష్మీనారాయణ, గాజుల బాలయ్య, గాజుల నారాయణ, బ్యాంకు సీఈవో పత్తిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## - జిల్లా సంక్షేమ అధికారి డా.బోనగిరి నరేష్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహిళా హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంక్షేమ అధికారి డా.బోనగిరి నరేష్ అన్నారు. బుధవారం జిల్లా మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికార కేంద్ర బృందం వారు, అంగన్వాడి టీచర్లకి, ట్రైనింగ్ కెపాసిటీ బిల్డింగ్ లో మహిళ హక్కులు, లింగ సమానత్వం, ఆర్థిక అక్షరాస్యత కమ్యూనిటీ మొబిలైజేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా హక్కుల గురించి మహిళా సాధికార బృందం నిర్వహిస్తున్నటువంటి వివిధ కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ప్రతి ఒక్క అంగన్వాడి సెంటర్ యొక్క రివ్యూ తీసుకోవడం జరిగింది. మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ అశ్విని మాట్లాడుతూ ,మహిళ హక్కుల గురించి, లింగ సమానత్వం లింగ విపక్షత గురించి వివరించడం జరిగింది. ఆడపిల్లలకి మహిళలకి జరుగుతున్న సామాజిక న్యాయం గురించి, బేటి బచావో బేటి పడావో గురించి ఆర్థిక అక్షరాస్యత గురించి, సఖి అందించే సేవలు గురించి ఫోక్సో చట్టం-2012 గురించి, పనిచేసే చోట లైంగిక వేధింపుల-2013 గురించి, అంగన్వాడీ టీచర్స్‌కి, క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల సిడిపిఓ మమత, జగిత్యాల ప్రాజెక్టు సూపర్వైజర్స్, పోషణ్ అభి యాన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ మధు, బ్లాక్ కోఆర్డినేటర్ లక్ష్మణ్, జిల్లా మహిళా సాధికారత కేంద్ర బృందం, అశ్విని డిస్టిక్ కమిషన్ కోఆర్డినేటర్, జెండర్ స్పెషలిస్ట్ స్వప్న,గౌతమి, అకౌంటెంట్ నరేష్. జగిత్యాల ప్రాజెక్ట్ అంగన్వాడీ టీచర్లు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కొత్త పంచాయితీలను రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేయాలి

## - రేషన్ షాపులు సైతం ఏర్పాటు చేయాలి - శాసన మండలిలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం తండాలను,ఇతర పల్లెలను గ్రామ పంచాయతీలుగా నూతనంగా ఏర్పాటు చేసిన వాటిని రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వానికి, రెవెన్యూ శాఖకు సూచించారు. బుధవారం జీవన్ రెడ్డి శాసన మండలిలో ఈ అంశాన్ని గూర్చి మాట్లాడారు.గతంలో కొత్త గ్రామ పంచాయతీలుగా ఏర్పడ్డ వాటితో పాటు గత ప్రభుత్వం తండాలను కొత్తగా గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసినప్పటికి భూముల హద్దులు, సర్వే నంబర్ల వారీగా పట్టా భూముల విషయం గూర్చి జిల్లా రెవెన్యూ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టకపోవడంతో కొత్త పంచాయితీలకు ఆదాయం రావడం లేదని వివరించారు.భూముల క్రయ, విక్రయాలు రైతులు చేసినప్పుడు ఆదాయం పాత పంచాయతీలకే వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖ ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని కొత్త పంచాయతీలోని భూముల సర్వే నంబర్లను డిలిమిటేషన్ చేసి రెవెన్యూ గ్రామాలుగా గుర్తిస్తే రెవెన్యూ పరంగా ఆదాయం కొత్త పంచాయతీలకు వస్తుందని ఈ దిశలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని, రెవెన్యూ శాఖ మంత్రిని కోరారు. గతంలో ఏర్పడ్డ వాటితో పాటు బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన నూతన గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేసి వాటికీ ఆదాయం మార్గాలు చూపాలని జీవన్ రెడ్డి సూచించారు. అంతే కాకుండా కొత్తగా ఏర్పాటైనా గ్రామపంచాయతీల్లో రేషన్ షాపులు ఏర్పాటు చేయకపోవడంతో ఇంకా రేషన్ సరుకుల కోసం పక్కనున్న పాత పంచాయతీలకే ప్రజలు వెళ్తూన్నారని జీవన్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. పరిపాలన సౌలభ్యం కోసమే నూతన గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసినప్పటికి మౌలిక సౌకర్యాలతో పాటు అభివృద్ధి, ఆదాయ మార్గాలు ప్రభుత్వం చూపించాల్సిన అవసరం ఉందన్నారు. రెవెన్యూ గ్రామాలుగా కానీ, రేషన్ షాపులు లేని గ్రామ పంచాయతీలను ప్రభుత్వం గుర్తించి వెంటనే రెవిన్యూ గ్రామాలు, రేషన్ షాపులు ఏర్పాటు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖకు తగు చర్యలు చేపట్టే విధంగా ఆదేశాలు ఇవ్వాలని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. జగిత్యాల మునిపాలిటీ పరిధి విస్తరణలో భాగంగా సమీపంలోనీ నర్సింగాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 420,421,437 నూకపల్లి గ్రామంలోని సర్వే నంబర్లను జగిత్యాల మున్సిపాలిటీలో కలపాలని జీవన్ రెడ్డి మండలిలో మాట్లాడుతూ ప్రభుత్వానికి సూచించారు.

# నిరుపేద బాలికకు ఉచిత వైద్య సహాయం

## - ఆపరేషన్ చేయించి ఆదుకున్న నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు
## - అవ్ని ఆసుపత్రిలో బాలికకు శస్త్ర చికిత్స

**సూర్య మెట్‌పల్లి**

మెట్‌పల్లి నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మరోసారి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఇప్పటికే ఎంతోమంది నిరుపేదలకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పిస్తూనే 14 సంవత్సరాలు కలిగిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన బాలికకు ఉచిత ఆపరేషన్ నిర్వహించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించారు. వివరాల్లోకి వెళితే మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన రాధా ధర్మరాజుల కుమార్తె బీ. భవ్యశ్రీ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధప డుతోంది. ఎక్కడ చికిత్స చేయించినప్పటికీ తగ్గకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పాప ఆరోగ్య పరిస్థితిని గమనించి తమకు చెందిన హైదరాబాద్ కొంపల్లిలో గల అవ్ని ఉమెన్స్ ఆసుపత్రిలో అడ్మిషన్ ఇప్పించి చికిత్స ప్రారంభించారు. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం చాతిలో ఏర్పడిన కణితి కారణంగా ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని వారి తల్లిదండ్రులకు వివరించి ఆపరేషన్ చేయాలని సూచించారు. తల్లిదండ్రుల అనుమతి మేరకు ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసి చాతిలో పేరుకు పోయిన కణితి తొలగించారు. ఈ ఆపరేషన్‌కు సుమారు రూ. 80 వేల వరకు ఖర్చు అవుతుండగా బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించిన ఆసుపత్రి నిర్వాహకులు నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆపరేషన్‌ను ఉచితంగానే చేశారు. బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి మానవత్వంతో ముందుకు వచ్చి ఉచిత ఆపరేషన్ ను నిర్వహించిన ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ చిట్నేని హేమా రెడ్డి, రఘులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# స్త్రినిధి రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న జిల్లా ఆర్.యం.రాంనారాయణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



హైదరాబాద్‌లో బుధవారం జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో జిల్లాకి చెందిన స్త్రినిది రీజినల్ మేనేజర్ రాం నారాయణకు రాష్ట్ర స్థాయి అవార్డు అందుకోవడం జరిగింది. మంత్రి సీతక్క చేతుల మీదుగా ఇట్టి ఆవార్డును అందుకోవడం జరిగింది. అలాగే మెటపల్లి మండలంకి చెందిన అసిస్టెంట్ మేనేజర్ గంగజల కూడా అవార్డును స్వీకరించడం జరిగింది. సెర్ప్ సి.ఇ.ఓ.దివ్య, ఎస్.ఏన్ మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్, ఎపిడి.చరణ్ దాస్,పలువురు ఎపియంలు, సి.సిలు, స్త్రినిది సిబ్బంది, ఇంకా పలువురు అభినందనలు తెలియజేయడం జరిగింది.

# తెలంగాణ ఉద్యమ జేపీసీ సారంగాపూర్ మండల అధ్యక్షుడుగా సంతోష్ నాయక్

**సూర్య సారంగపూర్**



తెలంగాణ ఉద్యమ జేపీసీ సారంగాపూర్ మండల అధ్యక్షుడుగా సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన భూక్య సంతోష్ నాయక్‌ను నియమించినట్లు తెలంగాణ ఉద్యమ జేపీసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కొండ ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శిగా కోనాపూర్ గ్రామానికి చెందిన సిగిరి రాజిరెడ్డిని, ఉపాధ్యక్షులు అర్పపెల్లి గ్రామానికి చెందిన బదినేపల్లి గంగాధర్‌ను, భూక్య తిరుపతి నాయక్, సహాయ కార్యదర్శిగా తోట జయకర్‌ను, కార్యవర్గ సభ్యులుగా సాంబారి మల్లేశంలను ఏకగ్రీవంగా నియమించినట్లు ఉద్యమ జేపీసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కొండ ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ జేపీసీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సూరమళ్ళ సంతోష్, జగిత్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు మచ్చ పద్మ, ఉద్యమ చేసి జగిత్యాల జిల్లా కార్యదర్శి సాంబారి గంగాధర్,జిల్లా కార్యదర్శి మ్యకల జలంధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సారంగాపూర్ మండల అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో సంఘాన్ని పటిష్టపరిచి ముందుకు వెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

# జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యురాలుగా న్యాయవాది అల్లె వనిత

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది అల్లె (పుప్పాల) వనిత గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న న్యాయ, సామాజిక సేవలకు గుర్తింపుగా జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యురాలుగా నియామకం అయ్యారు. జీవో.ఎం.ఎస్ నెంబర్198 (law (LA&J-home-courts A1) dipartment) ప్రకారం వనితను జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యురాలుగా నియమిస్తూ రాష్ట్ర లీగల్ అఫైర్స్,లెజిస్లేటివ్ అఫైర్స్ & జస్టిస్ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు.వనిత ఇట్టి పదవిలో రెండు సంవత్సరాలు కొనసాగనున్నారు.ఈ సందర్భంగా అడ్వకేట్ వనిత మాట్లాడుతూ ప్రభుత్వం తనను జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యురాలుగా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలి పారు. పేద ప్రజలకు న్యాయ, సామాజిక సేవలు అందివ్వడమే ధ్యేయంగా పని చేస్తానని ఆమె తెలిపారు. మహిళలకు స్ఫూర్తిగా నిలిచి, చిన్న వయసులోనే న్యాయవాదిగా రాణిస్తూ, జిల్లా న్యాయ సేవ సభ్యురాలుగా నియామకం అయిన వనితను పలువురు న్యాయవాదులు, ప్రముఖులు అభినందించారు.

# కామర్స్ టాలెంట్ టెస్ట్ విజయవంతం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులకు నిర్వహించిన కామర్స్ టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన లభించింది. కామర్స్‌లో విద్యార్థుల ప్రతిభను వెలికి తీయుటకు నిర్వహించిన ఈ పరీక్షలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్ అందజేశారు. ప్రథమ స్థానాన్ని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు చెందిన గ్రీష్మ కైవసం చేసుకున్నది. ద్వితీయ కన్సోలేషన్ బహుమతులను కూడా విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులకు అపారమైనటువంటి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, కామర్స్ విద్యార్థులు తమ నేర్చుకున్న విద్యకు నైపుణ్యాన్ని జోడిస్తే మంచి వ్యాపారవేత్తలుగా ఎదుగుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నలంద డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీపాద నరేష్, రామకృష్ణ డిగ్రీ కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, కామర్స్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి
గురువారం 27 మార్చి 2025



# పశు సంపదపై ప్రత్యేక దృష్టి

## - శ్రీరాంపూర్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం
## - మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

రాష్ట్ర ప్రభుత్వం పశు సంపదపై ప్రత్యేక దృష్టి సారించిందని కాల్వ శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ సూచన మేరకు శ్రీరాంపూర్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించినట్టు చైర్మన్ తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ





అంతరించిపోతున్న పశుసంపదను తారుపెల్లి గ్రామస్తులు పశువుల పోషణ పై ప్రత్యేక దృష్టి పెట్టడం అభినందనీయమన్నారు. సుమారు 20 వేల విలువ గల మందులను రైతులకు అందించామన్నారు.గతంలో ప్రతి గ్రామంలో వందలాది పశువులు ఉండేవని, అవి ప్రస్తుతం అంతరించి పోతున్నాయని ప్రస్తుత పశువుల పోషణ చేయడం ఒక పరిశ్రమను నడపడంతో సమానమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం, పశు పోషణ కోసం ప్రత్యేక దృష్టి సారించి కోట్లాది రూపాయల నిధులతో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, మండల పశు వైద్యాధికారి జి సురేష్, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజ్యమల్లు, మార్కెట్ కార్య దర్శి ప్రేమ్ కుమార్,కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సొన్నాయి లెంకం శివరామకృష్ణ, మాజీ సర్పంచులు, ఎంపిటిసి లు ఒరుగంటి కొమురయ్య గౌడ్, మాదాసి సతీష్, పొశాల సదానందం గౌడ్, అటికం శంకర్ గౌడ్, మొగిలి సదానందం, మార్కెట్ డైరెక్టర్లు కలవేన రాజయ్య, దొమ్మటి రాజయ్య, ఏనగంటి రవి, కదురు మల్లయ్య, చలిగంటి రామచంద్రం, ఎండి అబ్దుల్ రసూల్, కోమల మల్లమ్మ, ద్యాగేటి రామచంద్రం, కూణారపు రమేష్, శివరాత్రి కిషోర్,నార్ల విజయ లక్ష్మి, నాయకులు గూడెపు సాంబశివారెడ్డి, ఉయ్యాల శ్రీనివాస్, తారుపల్లి రైతులు పాల్గొన్నారు.

# రైతులు ఉద్యాన పంటలను సాగు చేస్తే ఆదాయం పెరుగుతుంది

## - విస్తరణ సంచాలకులు డాక్టర్ విజయ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రైతులు ఉద్యాన పంటలను సాగు చేస్తే ఆదాయం పెరుగుతుందని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ విజయ అన్నారు. బుధవారం రోజున కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లాలో 13వ శాస్త్రీయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ విజయ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మొదటగా రైతులు, శాస్త్రవేత్తలు, అధికారులు కృషి విజ్ఞాన కేంద్రంలో సాగుతున్న పండ్ల తోటలు, కూరగాయలు క్షేత్రాలను సందర్శించారు. ఈ సమావేశంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త/ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అండ్ హెడ్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, శాస్త్రవేత్తల బృందం గత సంవత్సరం చేపట్టిన కార్యక్రమాలను, వచ్చే సంవత్సరానికి చేయబోయే కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తదనంతరం డాక్టర్ విజయ మాట్లాడుతూ వ్యవసాయ పంటల సాగుతో పోల్చుకుంటే ఉద్యాన పంటలైన పండ్లు, కూరగాయలు, పూలను సాగు చేయడం వల్ల రైతులకు ఆదాయం పెరుగుతుందని, రైతులు ఆ దిశగా ఆలోచన చేసి ప్రతి రైతు వ్యవసాయ పంటలతో పాటు ఉద్యాన పంటలైన కూరగాయలు, పండ్లు, పూలను సాగు చేయాలని సూచించారు. ఉద్యాన పంటలు సాగు చేయడానికి తక్కువ నీరు అవసరమవుతుందని పండ్ల తోటలను సాగు చేసుకున్నట్లయితే రైతులకు దీర్ఘకాలిక ఆదాయం వస్తుందని తెలిపారు. చిన్న మరియు సన్న కారు రైతులు కూరగాయల సాగును చేపట్టినట్లయితే రోజువారీ ఆదాయంతో పాటు అధిక ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఉద్యాన పంటలు సాగు చేయడానికి కావలసిన సాంకేతిక సహకారాన్ని కృషి విజ్ఞాన కేంద్రము, ఉద్యాన విశ్వవిద్యాలయం అందిస్తుందని తెలిపారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ డి.రాజిరెడ్డి పెద్దపల్లి జిల్లాలో కూరగాయల సాగును పెంచడానికి




కొన్ని గ్రామాలను ఎంపిక చేసుకొని "మన ఊరు– మన కూరగాయలు" అనే కార్యక్రమంలో భాగంగా ఉత్పత్తి చేసిన కూరగాయలను ఆ గ్రామానికి అందించడంతో పాటు ఇతర గ్రామాలకు, మండలాలకు కూడా సరఫరా చేసే విధంగా చేయాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఈ దిశగా పనిచేయాలని ఉపకులపతి సూచించారని విస్తరణ సంచాలకులు తెలిపారు. తదనంతరం అధికారులు, రైతుల నుంచి సలహాలు మరియు సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీధర్ సిద్ధి, డాక్టర్ ఉషా రాణి, వ్యవసాయ సంయుక్త సంచాలకులు అంజనీ దేవి, నాబార్డు ఎజిఎం జైప్రకాశ్, పి.డి.డి.ఆర్.డి.ఏ కలిందిని, జిల్లా పశుపోషణ అధికారి డాక్టర్.శంకర్, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ వేణు, వ్యవసాయ అధికారులు శ్రీకాంత్, రామకృష్ణ, ఉద్యాన అధికారి జ్యోతి, స్వచ్ఛంద సంస్థల సభ్యులు చారి, వెలుగు రేఖ జీవీఆర్టీవీస్ సంపత్, నామినేటెడ్ రైతు ప్రతినిధులు రాంబట్ల సంతోషిని, జాతీయ రైతు అవార్డు గ్రహీతలు ఎర్రం మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ఆత్మీయ పలకరింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడప కృష్ణమూర్తి అక్క గడప రాజేశ్వరి ఇటీవల మరణించిన విషయం



తెలిసిన సుందరం ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య తమ ఫౌండేషన్ సభ్యులతో కలిసి వారి ఇంటికి వెళ్లి ఆత్మీయంగా పలకరించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోగల ఊశన్నపల్లి గ్రామానికి చెందిన జునుమాల గట్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా స్థానిక అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్తులు తలో కొంత పోగు చేసి బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు హార్దిక సహాయం అందజేసి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గోనె సంజీవరెడ్డి, అనుముల చంద్రయ్య, ముస్కు దండ తిరుపతి, ఆవుల రాజు, ధరణి మణికంఠ ,ఎర్ర రాజి రెడ్డి, ముస్కు తిరుపతితో పాటు పలువురు పాల్గొన్నారు.



# రెవెన్యూ అధికారులు విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

రెవెన్యూ అధికారులు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.



బుధవారం జిల్లా కలెక్టర్ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఎక్కడైనా కబ్జాకు గురైతే వెంటనే విడిపించాలని కబ్జాదారుల చెర నుంచి భూమి తొలగించి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జగదీశ్వర్ రావు, డిటి గర్రెపల్లి శంకర్ గౌడ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆదివరాహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.5.15 లక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయం భూ క్షేత్రమైన ఆదివరాహ స్వామి హుండీ ఆదాయం బుధవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. గత



ఏడాది అక్టోబర్ మాసంలో హుండీ ఆదాయం లెక్కించగా ఆరు నెలల అనంతరం హుండీ ఆదాయం లెక్కింపు చేశారు. ఈ హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం పెద్దపల్లి దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆలయ కార్యనిర్వహణ అధికారి కొసన కాంతారెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివరాహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.5,15,694/- వచ్చినట్లు వెల్లడించారు. ఈ హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది, సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న సదయ్య గౌడ్

**సూర్య, ఎలిగేడు**

ఎలిగేడు మండలం పరిధిలో ఉన్న ముప్పిరితోట గ్రామంలో బుధవారం రోజున గౌడ కులస్తుల ఆధ్వ



ర్యంలో నిర్వహించిన రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాల్లో బీజేపీ రాష్ట్ర యువ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ పాల్గొన్నారు ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, సంతోష్ గౌడ్, చంద్రయ్య గౌడ్, రాజయ్య గౌడ్, కుమార్ గౌడ్, సాయి కుమార్ గౌడ్, కోడాటి రమణారావు, గౌడ కులస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, ధర్మారం**

ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన నీరువాట్ల నవీన్ (29)అను వ్యక్తి జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్లాపడ్డట్లు ధర్మారం ఎస్ఐ లక్ష్మణ్ తెలుపారు. పోలీసులు తెలిపిన వివరాల



ప్రకారం కొత్తూరు గ్రామానికి చెందిన నెరువాట్ల నవీన్ మద్యానికి అలవాటు పడి ప్రతిరోజు మద్యం సేవించేవాడు. ఇలా తాగడం వలన అతని భార్య ఇద్దరు పిల్లలు అతడిని వదిలి వెళ్లిపోయారు. అతడు మద్యం తాగుడికి బానిసయు జీవితంపై విరక్తి చెంది తేదీ 24/03/2025 రోజున పురుగులమందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగ,ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం నాడు మరణించినాడు. అతని తమ్ముడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ ఎస్ లక్ష్మణ్ తెలిపారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించాలి

## - విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలపై జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని




అన్నారు. కేసుల్లో భాగంగా అవసరమైన కుల ధ్రువీకరణ పత్రం వీలైనంత త్వరగా జారీ చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చింతకుంట లోని అంబేద్కర్ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని, భగత్ నగర్లో కేటాయించిన స్థలానికి ప్రహరీ గోడ నిర్మించాలని సభ్యులు కోరారు. కోర్టు చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం కూడలి శుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ అంశాలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో ఎస్సీ ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కమిటీ సభ్యులకు కోరగా ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల విషయంలో త్వరిత గతిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్, పరిష్కారం అయిన కేసులు, విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను సంవత్సరం వారీగా వెల్లడించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేష్, డిటిడిఓ జనార్ధన్, బీఎండబ్ల్యూ పవన్ కుమార్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్, ఏసిపి వెంకటస్వామి పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలి...

## - ప్రయాణికుల సురక్షిత ప్రయాణం,భద్రత కోసం మై ఆటో ఇస్ సేఫ్

## - పట్టణంలో 346 ఆటోలకి క్యూఆర్ కోడ్‌తో అనుసంధానం

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్




**సూర్య మెట్‌పల్లి:-**

ఆటో డ్రైవర్లు సేఫ్ డ్రైవ్ చేస్తూ ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమాన్ని పట్టణంలో ప్రారంభించి, ఆటోలకు క్యూఆర్ కోడ్ స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. మహిళలు, వృద్ధులు, ప్రయాణికుల సురక్షిత, భద్రత కొరకు మై ఆటో సేఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. జగిత్యాల జిల్లాలో 4000 లకు పైగా ఆటోలు ఉన్నాయని ఇప్పటి వరకు 2500 లకు పైగా ఆటోలకు క్యూఆర్ కోడ్ తో అనుసంధానం చేయడం జరిగింద న్నారు.రాబోవు రోజుల్లో మిగతా ఆటోలలో కూడా ఈ యొక్క స్టిక్కరింగ్ వేయడం జరుగుతుందని అన్నారు. మెట్‌పల్లి పట్టణంలో సుమారు 346 ఆటో లకు (ఆటో ముందు, వెనక, డ్రైవర్ సీట్ వెనకాల ప్రయాణికులకు కనిపించే విధంగా) స్టిక్కరింగ్ చేయడం జరిగిందని ప్రయాణికులు ఎవరైనా ఆటోలో ప్రయాణించే ముందు మొదటగా ఆ ఆటోకు మై ఆటో ఇస్ సేఫ్ అనే స్టిక్కరింగ్ ఉందా అని గమనించాలని సూచించారు. ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు ఏదేనా సమస్య ఎదురైతే ఆటో డ్రైవర్ సీట్ వెనకాల గల క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే అట్టి ఆటో డ్రైవర్ కు సంబంధించిన పూర్తి సమాచారం మీ మొబైల్ నందు కనిపిస్తుంది వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్,ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ వస్తుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపంలో స్పందించి నప్పుడు పోలీస్ లు సమాచారం ఆదారంగా వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుంటారని. జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేస్తుందన్నారు. ఇందులో భాగంగా సురక్షిత ప్రయాణం అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి తరచూ ప్రమాదాలు సంభవించే ప్రాంతాలను సందర్శిస్తూ వాటి నివారణకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.రోడ్డు ప్రమాదల నివారణలో ఆటో డ్రైవర్లు కూడా భాగస్వాములై ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు, ఆర్టీవో శ్రీనివాస్, సీ.ఐ అనిల్ కుమార్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్,రాజు,పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు,ఓనర్స్ పాల్గొన్నారు.

# మొహమ్మద్ ప్రవక్త అల్లా బోధనలు మార్గదర్శకం

## - అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

## - మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన అల్ఫోర్స్ దావత్ -ఏ- ఇఫ్తార్ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మొహమ్మద్ ప్రవక్త అల్లా బోధనలు చాలా మార్గదర్శకమని , అభివృద్ధికి బాటలు వేస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో మతసామరస్యానికి ప్రతీకగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ దావత్ -ఏ- ఇఫ్తార్ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ముస్లింలు 30 రోజులు ఉపవాసాన్ని కఠినంగా పాటిస్తూ అల్లా బోధనలు స్మరించుకుంటూ



ఉంటారని ఈ బోధనల ద్వారా సమాజంలో అభివృద్ధితో పాటు శ్రేయస్సును పెంపొందించవచ్చని వారు తెలిపారు.మన దేశంలోనే కాకుండా దేశ విదేశాల్లో సైతం ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడం చాలా శుభ పరిణామం అని వారు చెప్పారు. అల్లా బోధనలను విన్నవారికి, తెలిపే వారికి చాలా లాభాలు జరుగుతాయి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. నేడు అభివృద్ధి జరుగుతున్న తరుణంలో వారి బోధనలను వారి మార్గదర్శకాలను తప్పకుండా పాటించి అభివృద్ధిని మరింత శరవేగంగా సాధించాలని వారు ఆకాంక్షించారు, రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఈ సాంప్రదాయాన్ని విద్యాసంస్థల ఆరంభం నాటి నుండి చాలా గొప్పగా, ఆదర్శంగా పాటిస్తూ నేటికీ తరగని ఉత్సాహంతో ఈ




సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఆ అల్లా ఆశీస్సులు పొందుతూ విద్యాసంస్థలు సైతం విజయం పరంపరం కొనసాగించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నవాబుగారు, ముక్తి అలీముద్దీన్, షోయబ్బల్లి, అబ్దుల్ జమీల్, ఉమర్ అలీ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కంచె లేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

## - ప్రమాదాలకు నెలవు




వరంగల్ - కరీంనగర్ ప్రధాన రహదారిపై హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కంచె లేకుండా ఉంది. దీంతో ఇప్పటి వరకు ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఎప్పుడూ బిజీగా ఉండే రోడ్డులో సంబంధిత అధికారులు కంచె ఏర్పాటు చేయకపోవడం సరికాదని ప్రజలంటున్నారు. ఇప్పటికైనా స్పందించి ట్రాన్స్ ఫార్మర్ కు కంచె ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**సూర్య, హుజూరాబాద్**

# బాధిత కుటుంబానికి రూ. లక్ష ప్రమాద భీమా చెక్కు అందజేత

**సూర్య, జమ్మికుంట రూరల్**



ది గాయత్రి కో - ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు జమ్మికుంట శాఖ యందు జరిగిన ఒక కార్యక్రమంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన గాయత్రి బ్యాంకు ఖాతాదారుడు ముడుతనపెల్లి రాజు మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు రూ. 1 లక్ష ప్రమాద భీమా చెక్కును పంపిణీ చేశారు. ముడుతనపెల్లి రాజు ఒక ప్రమాదంలో మృతి చెందగా మృతుడికి ది గాయత్రి కో - ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదభీమా సౌకర్యం ద్వారా అతని తల్లి ముడుతనపెల్లి సుశీల కు రూ. 1 లక్ష చెక్కును జమ్మికుంట అగ్రికల్చర్ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం జమ్మికుంట బ్రాంచి మేనేజర్ ఒద్దుల మహేందర్, సీనియర్ ఆఫీసర్ పొల్లు ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం మాట్లాడుతూ ఖాతాదారులకు కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద, మధ్య తరగతి వినియోగదారులకు ప్రమాద భీమా కల్పిస్తూ వారికి అండగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. గాయత్రి బ్యాంకు వినియోగదారుల ఆర్థిక ప్రగతికి సహకారం అందిస్తుందని అభినందించారు. 24 గంటలు ఏటీఎం లలో నగదు అందుబాటులో ఉ%శీ%చడం ద్వారా జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తుందని అన్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ ఒద్దుల మహేందర్ మాట్లాడుతూ వినియోగదారులకు మైక్రో ఏటిఎం, ఏఈపిఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ 5,500 తో ఋణాలను అందిస్తున్నారని, అలాగే రైతులకు వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నామని తెలియజేశారు. జమ్మికుంట పరిసర గ్రామాలలో 16 బ్యాంకింగ్ కరెస్పాండెంట్లను నియమించారని, తద్వారా పెన్షనర్లు, ఇతర ఖాతాదారులు ఇట్టి బ్యాంకింగ్ కరెస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదేవీలను నిర్వహించుకోవచ్చని తెలియజేశారు. సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో, జిరాక్స్ ను బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని, వినియోగదారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

## - సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్

**సూర్య, సెంటినరీ కాలనీ 05 :**



రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్ అన్నారు. మందమర్రి ఏరియాలోని కే.కే ఓ.సి గనిని జిఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్ సందర్శించారు. అనంతరం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ అధ్యక్షతన జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. మందమర్రి ఏరియా కి సంబంధించిన అన్ని డిపార్ట్మెంట్ల యొక్క సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఎలక్ట్రికల్ /మెకానికల్/ డిపార్ట్మెంట్, మరియు గనులకు సంబంధించి తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఎల్లప్పుడు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి ప్రతి ఒక్కరు సమిష్టి కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జిఎం రఘు కుమార్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, అన్ని గనుల సేఫ్టీ ఆఫీసర్లు, అన్ని గనుల డిపార్ట్మెంట్ ల ఇంజనీర్లు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమం.

## - హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో

**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండలంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమంలో మండల అధ్యక్షులు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. డా. అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించి పాటిస్తూ ఈ సూత్రాలతో దేశవ్యాప్తంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. స్థానిక ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త లు గ్రామాల్లో ప్రచారం చేయాలని, రాజ్యాంగ రక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, జిల్లా ఫోరం లీడర్ గీకురు రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి హైలెట్ సత్యనారాయణ, జిల్లా నాయకులు వంగర మల్లేశం,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బుడిగే పరశురాములు, ఓరుగంటి భారతీదేవి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కాంతారావు మహిపాల్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పూల సప్న, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందే పరశురాములు, యోజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిన వేణుగోపాల్, మండల ప్రధాన కార్యదర్శి పూలు లచ్చిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వడియాల సుధాకర్ రెడ్డి మాచమల్ల రమణయ్య, పీచు మల్లారెడ్డి, వంగ కనకయ్య, వంటకాల సంపత్ రెడ్డి సంపత్ యాదవ్ తేలు వెంకన్న, పూదారి వేణు, చింతపూల నరేందర్ గాదపాక సునీల్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోన కార్పస్ మొక్కలపై ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

### - ఏండి. రైసోద్దిన్

**సూర్య మెట్‌పల్లి:-**



పర్యావరణానికి హాని కలిగించే కోన కార్పస్ మొక్కలను సత్వరమే తొలగిం చాల్సిందిగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రభుత్వానికి సూచన చేయ డం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి రైసోద్దీన్ అన్నారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఎండి రైసోద్దిన్ మాట్లాడారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో పక్షులు కూడా వాలని కోన కార్పస్ మొక్కలను జాతీయ రహదారి డివైడర్ ల పై విరివిగా పెంచారని, దీనిపై ఆందోళన వ్యక్తం చేసిన టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ గతంలో కోన కార్పస్ మొక్కల నుండి విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్ మూలంగా ప్రజలలో తీవ్రమైన శ్వాస కోస ఇబ్బందులు తలెత్తి, ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదముందని, ప్రపంచ దేశాలు సైతం ఈ మొక్కలను నిషేధించారని, పర్యావరణానికి హాని కలిగించే ఈ మొక్కలను తొలగించాలని పాలకవర్గాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజల శ్రేయస్సు కోరే ప్రస్తుత ప్రభుత్వం కోన కార్పస్ మొక్కలను తొలగించాలని నిర్ణయించడం హర్షించదగ్గ పరిణామని అన్నారు. అనంతరం కోన కార్పస్ మొక్కల పెంపకాన్ని వ్యతిరేకిస్తున్న కొమిరెడ్డి కరంచంద్ చిత్రపటానికి పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది ఎలుముల రాంబాబు, కాజా అజీమ్, న్యాయవాది కొమిరెడ్డి శేషు, వేణు, చిదుగు కృష్ణ, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్, పట్టణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంఘ గంగాధర్, ఎస్సీ సెల్ మాజీ టౌన్ ప్రెసిడెంట్ బర్ల వంశీ, టీపీసీసీ ఫిషరీస్ డి ఎఫ్ సి ఎస్ పల్లికొండ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ తైసిన్ మండల అధికార ప్రతినిధి కంతి హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో సిపిఐ నాయకుల అరెస్ట్

**సూర్య రాజన్న సిరిసిల్ల**




బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయ ముట్టడికి యత్నించిన సిపిఐ నాయకులను బుధవారం పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కేటీఆర్ అమలు చేయడం లేదని ఆరోపిస్తూ సిపిఐ నాయకులు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి ఒక ప్రకటన విడుదల చేస్తూ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిరసన చేయడానికి ప్రయత్నిస్తున్న తమను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు సిరిసిల్ల నియోజకవర్గం తనకు రాజకీయ జన్మనిచ్చిందని ప్రతిసారి చెప్పే కేటీఆర్, సిరిసిల్ల ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చలేదని విమర్శించారు. గత సంవత్సర కాలంగా పట్టణంలోని పవర్లూం కార్మికులు ఉపాధి లేక ఆత్మహత్యల బాట పడుతున్న, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ మాత్రం ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి నేత కార్మికులకు ఉపాధి కల్పించే ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. తన ఫోటో పెట్టుకున్న అభిమాని టీ స్టాల్ తొలగిస్తేనే, సొంత ఖర్చులతో టీ స్టాల్ ఏర్పాటు చేసి, ప్రారంభించిన కేటీఆర్ రాజకీయ భిక్ష పెట్టిన సిరిసిల్ల పట్టణ ప్రజలకు ఎందుకు న్యాయం చేయడలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో శ్రీపతి రమేష్, స్వామి, రాఘవులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షునికి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన మచ్చ గిరి రాము ని శాలువాతో సన్మానం చేయడం జరిగింది. పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన మచ్చగిరి రాము ని అభినందించి, స్వీట్లు పంపిణీ చేసి వారి సేవలను కొనియాడారు. గతంలో మచ్చ గిరి రాము కమాన్ పూర్ ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శిగా, కమాన్ పూర్ ఉమ్మడి మండల అధ్యక్షులుగా, మంథని నియోజకవర్గ సభ్యత్వ ఇన్చార్జిగా, మొన్నటి ఎమ్మెల్సీ ఎలక్షన్ మంథని నియోజకవర్గం ఇన్చార్జిగా పని చేయడం జరిగింది. ఈ సందర్భంగా మచ్చగిరి రాము మాట్లాడుతూ... పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా నా నియామకానికి సహకరించిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి కి, మాజీ జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి కి, మంథని నియోజకవర్గ మరియు కమాన్ పూర్ బిజెపి మండల సీనియర్ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## మాల ధరించిన విద్యార్థిని క్లాస్ లోకి రానివ్వకపోవడం అవివేకం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పెద్దపెల్లి జిల్లాలోని ఒక ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం హనుమాన్ మాల ధరించిన అమర్నాథ్ 9వ తరగతి విద్యార్థిని ని పాఠశాల లోనికి రాకూడదని అడ్డుకున్న సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట గ్రామంలో హనుమాన్ స్వాములు నిరసన తెలిపి, హనుమాన్ స్వామికి వినతి పత్రం అందజేశారు. పాఠశాలలోకి విద్యార్థినిని అడ్డుకున్న యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మిర్జంపేట మాజీ ఎంపీటీసీ పోచల సదానందం గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్ నాయకులు పచ్చిక శివారెడ్డి, బొడ్డుపెల్లి మల్లేష్ ,పుల్లూరి సాగర్, మూల సూర్య, కొప్పుల సంతు, జనగామ రాజ్ కుమార్, సిరికొండ సతీష్, పుల్లూరి ప్రవీణ్, పర్లపెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 28న వారసంత వేలం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీకి సంబంధించి 2025 - 26వ సంవత్సరానికి గాను వారసంత వేలం వేస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్, ఇరిగేషన్ ఏఈ రమేష్, పంచాయతీ సెక్రటరీ భూక్యా ప్రేమలత తెలిపారు. పన్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈ నెల 28వ తేదీన ఉదయం: 10:30 గంటలకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున వేలం లో పాల్గొనే వారు షరతులు, నిబంధనలకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును. ఇట్టి కాంట్రాక్టు గడువు 12 నెలలు అనగా ( 01.04.2025 నుంచి 31.03.2026 వరకు) అమలులో ఉండును. వేలంనకు డిపాజిట్ వారసంత రూ.15000/- గ్రామ ప్రత్యేక అధికారి/ గ్రామ పంచాయతీ కార్యదర్శి పన్నూరు పేరున డిడి లేదా నగదు వేలంనకు గంట ముందు అందజేసిన వారు మాత్రమే వేలం పాటలో పాల్గొనుటకు హక్కు ఉంటుందని తెలిపారు. వేలం లో పాల్గొనే వారు 28వ తేదీన ఉదయం 08:00 గంటల నుండి ఉదయం 10:30 గంటల వరకు డిపాజిట్ నగదు రూపంలో చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

## ఎస్.బి.ఐ.జీవిత భీమా చెక్కు పంపిణి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల కేంద్రం లోని భూపతిపూర్ గ్రామానికి చెందిన చడాల గంగారెడ్డి అనే వ్యక్తి గత కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మృతిచేందాడు. మృతుడు గంగారెడ్డి ఎస్.బి.ఐ.లైఫ్ ఇన్సూరెన్సులో స్మార్ట్ హంసఫర్ పాలసీని రూ.25 వేల ప్రీమియంతో తీసుకున్నాడు.రెండు ప్రీమియంలు చెల్లించిన గంగారెడ్డి గుండెపోటుతో మృతి చెందగా,అతని భార్య జ్యోతికి ఎస్.బి.ఐ.లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ.రెండు లక్షల యాభై వేయిల భీమా చెక్కును ఎస్.బి.ఐ.లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ జగిత్యాల డివిజనల్ మేనేజర్ మూల అనిల్,సీనియర్ టేర్రిటరీ మేనేజర్ పల్లికొండ రాజేందర్ అందజేశారు. బాధిత కుటుంబానికి 2.50 లక్షల భీమతో పాటుగా భవిష్యత్తులో చెల్లించాల్సిన ప్రీమియంలు కంపెనీ చెల్లిస్తుందనీ,కాగా మృతుడి భార్య జ్యోతికి జీవిత భీమా కొనసాగిస్తూ మేట్యూరిటీ బెనిఫిట్స్ ఇవ్వడం జరుగుతుందని సీనియర్ టెర్రిటరీ మేనేజర్ పల్లికొండ రాజేందర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ.లైఫ్ సీనియర్ అడ్వైసర్స్ గొల్లపెల్లి హరీష్, హరికృష్ణ,నరేష్,లత,భూపతిపూర్ మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ యాచమనేని మహేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మానాల లో రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన

**మల్యాల సూర్య**



రైతులు తప్పకుండా ఆయిల్ ఫాం సాగు చేయాలి మండల వ్యవసాయఅధికారి చంద్ర దీపక్ అన్నారు. మండలంలోనిమానాల గ్రామం లోని బుధవారం రైతులకు ఆయిల్ ఫాం పంట సాగు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన నాలుగో సంవత్సరం నుంచి ముప్పై ఏండ్ల వరకు పంట చేతికి రావడం జరుగుతుందన్నారు. పంట దిగుబడి సరాసరి 10-12 టన్నులు వరకు వస్తుందని ఎకరానికి ఒక లక్ష వరకు నికరాదాయం ఉంటుందని తెలిపారు కోతుల బెడద వడగళ్ల వలన ఎలాంటి నష్టము ఉండదు. ఎకరానికి 57 మొక్కలు 90శాతం రాయితీతో ఒక మొక్కకి 20/- చొప్పున ఎకరానికి 1140/- డీడీ %ణనూూ% , జగిత్యాల పేరున కట్టాలని డ్రిప్ పరికరాలు సన్నకారు చిన్న రైతులకు 90 శాతం రాయితీ, మరియు %ంఎ, ూ% రైతులకు 100 శాతం రాయితీతో %+ూ% మాత్రమే కట్టవలసి ఉంటుంది. మొదటి నాలుగు సంవత్సరములు 4200/- చొప్పున రైతులకు ప్రోత్సాహకం వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుంది. పండించిన గెలలను మండలానికి కేటాయించిన కలెక్షన్ సెంటర్ నందు రైతు విక్రయించాల్సి ఉంటుంది. గేలలను విక్రయించిన 3-5 రోజులలో రైతు బ్యాంక్ ఖాతాలలో డబ్బులు కంపెనీ జమ చేయడం జరుగుతుందన్నారుఅవసరం ఉన్న రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని అన్నారుఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ మంజుల రైతులు నలువాల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

## లలితకళా సమితి అధ్యక్షుడిగా గోధుర్ మురళి..

### - ప్రధాన కార్యదర్శిగా కోటగిరి చైతన్య

**సూర్య మెట్‌పల్లి:-**





లలితకళా సమితి నూతన అధ్యక్షులుగా గోధుర్ మురళి, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి చైతన్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం లలితకళాసమితి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ప్రస్తుత అధ్యక్షులు మట్టెల గంగాధర్, లలితకళాసమితి కన్వీనర్, న్యాయ సలహాదారులు జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి లు ప్రకటించారు. నూతన కార్యవర్గంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా మట్టెల గంగాధర్, ఉపాధ్యక్షులుగా తిరుక్కోవేల లక్ష్మణస్వామి, దేశిరాజు అంజయ్య, బండారి గంగారాం, కోశాధికారిగా తంగళ్లపల్లి నవీన్ కుమార్, సహాయ కార్యదర్శులుగా మహేందర్, సొప్పరి శ్రీనివాస్, జగదీశ్వర్, మంత్రి భాస్కర్, సలహాదారులుగా సౌడాల కమలాకర్, మాన్కల గంగాధర్, అందె మారుతి, ఇల్లేందుల అరుణ్ కుమార్, పరాంకుశం నర్సయ్య, నాట్యాచార్యులుగా భూపతి గౌడ్, పిన్నమ్ శెట్టి మధు, బండి చంద్రశేఖర్, అనిల్, మీడియా ఇంచార్జ్ లు గా ఎలిగేటి కృష్ణ, గంగా శ్రీనివాస్, సంజీవ్, దుంపేట స్వామిగౌడ్, తరి రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా రాజారామ్, యస్. ఏ. రాజు, పి.ఎల్.రెడ్డి, ఎం.డి. షాబీర్, ఎం.విజయ్,దినేష్, నాగభూషణ్, బండి రవి, బి. భూమయ్య లను ఎన్నుకున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు.

